శ్యామ—నీ యుద్దేశ మేమి?

జయ—సఖీ! తెలియనట్లడిగెద వేమి?

శ్యామ—సరేలే! పురూరవుని గూర్చియే గద నీ పరితాపము. అందుకై యింత బెంగయేల?

జయ—నీ వట్లు వచించిన నే నేమనగలను.

గీ॥ అస్మదీయ చిత్తము హరించి • నట్టి భూమి
నాథుఁడు పురూరవుండు నా • నాథుఁ డగుచు
గాఁగల భాగ్యంబు నాకును • గలుగ దేని
యడవిఁ గాచిన వెన్నెల • వడువు గాదె
నాదు సౌందర్య మెల్లను • నాతి మిన్న!

శ్యామ—ఇది యేమి సఖీ! నీ వాతనిని వలచితివి. అతఁడు గూడ నీయం దట్టి చిత్తముతో నుండవలయును గదా!

జయ—స్వయంవరమున కాతఁడు విచ్చేసెనేని నే నాతనినే వరించెదఁ గాక! అతఁడు సమ్మతింపఁడా! నాయెడలఁ బ్రేమఁ జూపఁడా? పోనిమ్ము! అమ్మహనీయుని చరణదాస్యమునైనఁ జేసికొనుచు కృతార్థురాల నయ్యెదను.

శ్యామ—అతఁడు స్వయంవరమునకు రాకపోయినచో నీవేమిచేయఁ గలవు?

జయ—శ్యామలతా!

మ॥ గరళంబుండదె గ్రోలెదంచినను ఖ • డ్గంబైనఁ జేఁ జిక్కదే
యురికిం ద్రాళ్ళు లేకయున్నవె! మహా • ఘోరానలుల్ గల్గవే
ధరణీశాగ్రణియౌ పురూరవుఁడు మో • దంబార నన్ జేకొనం
గ రహిన్ జేరకయున్న నియ్యెడకు ని • క్కంబిద్ది వాక్రుచ్చితిన్!

రంగము:— (మందిరమున- సోమదత్తుడు, పంకజవల్లి, జయప్రద పురూరవుడు (ప్రవేశింతురు) అను॥ (4)

సోమ.—(పురూరవునిఁ జూచి) పురూరవభూపా!

ఉ॥ మామక భాగధేయ గరి • మంబున నీసుత జన్మమందె, నీ
తామరసాయతేక్షణ క • తంబున దావక బాంధవాను బం
ధామిత వైభవంబు వెన • నబ్బెఁ గృతార్థుఁడనైతి నింక నీ
శ్యామను గూర్మి నేలుకొను • మయ్య ధరాధిపవంశ భూషణా!

(జయప్రదనుజూచి) తల్లీ! జయప్రదా! భవదీయ పూర్వపుణ్య విశేషంబున నీవుపురూరవచక్రవర్తిౘ నీకు బతియయ్యె. విద్యావతివగు నీకు దెలియని విషయములు లేవు. అయినను వాత్సల్యమున జెప్పుచుంటిని. అత్తింటికి బోవు సమయమున నాడ బడుచులకు దల్లిదండ్రులు బుద్ధుల గఱపి పంపుట యాచారమై యున్నది. కావున నేఁజెప్పు వాక్యములు నీవు మఱచిపోవలదు.

సీ॥ భయ భక్తులనుఋూని • పరమానురాగివై
చెలువుని కన్ను స • న్నల మెలంగి
యత్త మామల యెడ • బత్తి పెంపొందఁగా
వారలను గడు సే • వలను దనిపి
యాప్త బంధు జనాళి • నాదరంబునఁ గాంచి
మృదు భాషణముల స • మ్మోద మొసంగి
గర్వ మింతయు లేక • కరుణతో నతిథుల
నిష్ట మృష్టాన్న సం • తృప్తిఁ దేల్చి

గీ॥ కరుణవీడక సత్యంబు • మరువకుండ
నిట్టి సాధ్వీ లోకంబున • నెంచ లేద

# నాటకములు.

| | |
|---|---|
| సంపూర్ణ రామాయణం | 1=4=0 |
| సంపూర్ణోత్తర రామాయణం | 1=4=0 |
| సంపూర్ణాంజనేయము | 1=4=0 |
| మహాభారతయుద్ధము | 1=4=0 |
| చిత్రనళీయము | 1=4=0 |
| సీతారామ వియోగము | 1=0=0 |
| లంకాదహనము. | 1-10-0 |
| శశిరేఖ | 0-12-0 |
| సతీతులసి | 1=0=0 |
| కబీర్ దాసు | 1-0=0 |
| సక్కుబాయి | 0-14-0 |
| ప్రతాపరుద్రీయము | 1=4=0 |
| రాధాకృష్ణలీల | 0 12- |
| సావిత్రి | 1=0-0 |
| సత్యహరిశ్చంద్ర | 0-12-0 |
| పద్మవ్యూహము | 1=0-0 |
| భక్తతుకారాం | 1-0-0 |
| హనుమద్రామ సంగ్రామము | 0-12-0 |
| నరవిక్రయము | 1=4-0 |
| సీమంతిని | 1=0-0 |
| సతీసర్వభ | 0-12-0 |
| కృష్ణలీల | 1=0-0 |
| కాంతామతి | 0-12-0 |
| ఉషాపరిణయము | 0=6-0 |
| శ్రీరామపట్టాభిషేకము | 1=0-0 |
| కనకతార | 0-12-0 |
| శివాజీవిజయము | 1=0-0 |
| శంభుక వధ | 0-12-0 |
| రామరావణసంగ్రామము | 1=0-0 |
| పాండవాజ్ఞాతవాసము | 0-12-0 |
| మగసేవ | 1=0-0 |
| కృష్ణరాయబారము | 0-12-0 |
| మహానంద | 1=0-0 |
| పాంచాలీపరిణయము | 0-2-0 |
| రసపుత్రవిజయము | 1=0-0 |
| రాణాప్రతాపసింగు | 1=0-0 |
| ప్రతాపసింహ | 1=4-0 |
| రాణీసంయుక్త | 0=8-0 |
| సతీఅనసూయ | 1=0-0 |
| జయంత జయపాలము | 0-12-0 |
| కృష్ణతులాభారము | 0-12-0 |
| రాధాకృష్ణ | 1=0-0 |
| రామదాసు | 1=0-0 |
| గయానాటకం | 1-0-0 |
| విజయభాస్కరము | 1-0-0 |

వలయువారు:—

**మహంకాళి అండ్ కో, బెజవాడ.**

